రాజీవ్ హత్య కేసు దోషి శాంతన్ గుండెపోటుతో మృతి

చెన్నై : సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు విడుదలైన మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ హత్య కేసు దోషి శాంతన్ బుధవారం గుండెపోటుతో మరణించినట్లు ప్రభుత్వ అధికారి ఒకరు తెలిపారు. శ్రీలంక జాతీయుడైన శాంతన్ అలియాస్ టి సుదేందిరరాజా(55) 20 ఏళ్ల జైలు శిక్షను పూర్తి చేసుకుని 2022లో సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు విడుదలైన ఏడుగురు ఖైదీలలో ఒకరు. 1991లో రాజీవ్ గాంధీ హత్య ఇక్కడకు సమీపంలోని శ్రీపెరంబదూరులో జరిగింది. కాలేయం పనిచేయకపోవడంతో చికిత్స కోసం రాజీవ్ గాంధీ ప్రభుత్వ ఆసుపత్రిలో చేరిన శాంతన్ బుధవారం ఉదయం 7.50కు మరణించినట్లు ఆసుపత్రి డీన్ తెరనిరాజన్ తెలిపారు. బుధవారం తెల్లవారుజామున 4 గంటల ప్రాంతంలో శాంతన్‌కు గుండెపోటు వచ్చిందని, వెంటనే అతనికి సిపిఆర్ చేసి వెంటిలేటర్‌పై ఉంచినట్లు ఆయన చెప్పారు. అయితే చికిత్సకు సందించని శాంతన్ ఆ తర్వాత మరణించాడని ఆయన చెప్పారు. పోస్టు మార్టం చేసి మృతదేహాన్ని శ్రీలంకకు పంపే ఏర్పాటు చేస్తామని ఆయన చెప్పారు. జైలు నుంచి విడుదలైన అనంతరం శాంతన్ తిరుచిరాపల్లిలోని ప్రత్యేక శిబిరంలో ఉంటున్నాడు. లివర్ ఫెయిల్యూర్ కావడంతో జనవరి 27న అతడిని ఆసుపత్రిలో చేర్చి చికిత్స అందచేస్తున్నారు.

అఖిలేశ్‌కు సిబిఐ సమన్లు

లఖ్‌నవూ : ఎస్పీ చీఫ్, ఉత్తరప్రదేశ్ మాజీ సిఎం అఖిలేశ్ యాదవ్‌కు బుధవారం సిబీఐ సమన్లు జారీ చేసింది. అక్రమ మైనింగ్ వ్యవహారానికి సంబంధించి కేసు విచారణలో భాగంగా సాక్షిగా ఆయనను పిలిచింది. గురువారం ఆయనను ప్రశ్నించనున్నామని దర్యాప్తు సంస్థ వర్గాలు వెల్లడించాయి. అక్రమ మైనింగ్‌కు సంబంధించి రాష్ట్రం లోని ఏడు జిల్లాల్లో కేసులు నమోదయ్యాయి. 2012–2016 మధ్యకాలంలో నిబంధనలను ఉల్లంఘించి అధికారులు గనులను కేటాయించారన్న ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యం లోనే సిబిఐ దర్యాప్తు జరుపుతోంది. 2012–2017 మధ్య కాలంలో ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రిగా అఖిలేశ్ పని చేశారు. 2012–13లో మైనింగ్ విభాగం బాధ్యతలు పర్యవేక్షించారు.

కాంగ్రెస్‌కు రానా గోస్వామి రాజీనామా

బిజెపిలో చేరేందుకు ఢిల్లీకి, నడ్డాతో భేటీ

గౌహతి : అసోం కాంగ్రెస్ కార్యనిర్వాహక అధ్యక్షులు రానా గోస్వామి పదవికి, పార్టీకి బుధవారం రాజీనామా చేశారు. ఆయన బిజెపిలో చేరనున్నారు. అక్కడ పార్టీ పెద్దలతో చర్చించి పార్టీలో చేరనున్నారని స్పష్టం అయింది. తాను ఆదివారమే రాజీనామా నిర్ణయం తీసుకున్నట్లు, ఇప్పుడు దీనిని అధికారికంగా ధృవీకరిస్తున్నట్లు రానా విలేకరులకు తెలిపారు. ఇందుకు పలు రాజకీయ కారణాలు ఉన్నాయని కూడా పేర్కొన్నారు. అసోం పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటిస్తున్నానని, కాంగ్రెస్‌లో క్రియాశీలక సభ్యత్వాన్ని కూడా వదులుకుంటున్నానని గోస్వామి కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్‌కు రాసిన లేఖలో పేర్కొన్నారు. రాజీనామా తరువాత వెంటనే ఆయన ఢిల్లీకి చేరుకున్నారు. బిజెపి అధ్యక్షులు జెపి నడ్డాను కలిసి, అసోం సిఎం హిమంత బిస్వా సమక్షంలో బిజెపిలో చేరేందుకు రంగం సిద్ధం చేసుకున్నారు. రాజీనామాకు ఆయన ఎటువంటి కారణాలు చూపలేదని అసోం కాంగ్రెస్ నేత దెబబ్రత సైకియా విలేకరులకు చెప్పారు. లోక్‌సభ ఎన్నికల దశలోగోస్వామి రాజీనామా ఈశాన్య కీలక రాష్ట్రం అసోంలో పార్టీ విజయావకాశాలపై ప్రభావం పడుతుంది. ఇక గోస్వామి బిజెపిలో చేరుతున్న విషయం తనకు తెలియదని సిఎం బిస్వా తెలిపారు. అయితే ఆయన పార్టీలోకి వస్తామంటే కాదనం, స్వాగతిస్తామని చెప్పారు.

ప్రేమ పెళ్లిపై ఘర్షణ.. ముగ్గురి హత్య

ముజఫర్‌నగర్ (యూపి) : ప్రేమ పెళ్లిపై ఇరువర్గాల మధ్య ఘర్షణ తలెత్తి ముగ్గురి హత్యకు దారి తీసింది. ఫులత్ అనే గ్రామంలో మంగళవారం ఈ సంఘటన జరిగింది. ఇరువర్గాలు ఒకే కులానికి చెందిన వారే. ఈ ఘర్షణలో మొదట అంకిత్ (25), రోహిత్ (29) అక్కడికక్కడే చనిపోగా మరో ఇద్దరు హరిమోహన్ (28), రాహుల్ (27) తీవ్ర గాయాలతో ఆస్పత్రిలో చేరారు. హరిమోహన్ కుమార్తెను అంకిత్ ప్రేమ పెళ్లి చేసుకోవడం హరిమోహన్ కుటుంబీకులకు ఇష్టపడలేదు. దీంతో అంకిత్, హరిమోహన్ మధ్య ఘర్షణ తలెత్తి హింసాత్మకంగా మారింది. తుపాకీ కాల్పులు చోటు చేసుకోవడంతో మరణాలు, గాయాల పాలవడం సంభవించాయని పోలీస్‌లు చెప్పారు. ఈ ఘర్షణకు సంబంధించి రాజు, మోను, గోవర్ధన్ అనే ముగ్గురిపై కేసు నమోదు చేసినట్టు ఎస్‌పి అభిషేక్ సింగ్ విలేఖరులకు చెప్పారు. పరిస్థితి అదుపులో ఉందని గ్రామంలో పోలీస్ దళాలను మోహరింప చేశామని చెప్పారు.

తమిళనాడు వెనుకంజ యుపిఎ పాపమే..

- తరాల అన్యాయాన్ని సరిదిద్దేది ఈ సేవకుడే
- కేంద్రం పథకాల ప్రచారానికి డిఎంకె అడ్డంకులు
- పలు కార్యక్రమాలలో ప్రధాని మోడీ స్పందన
- ఇస్రో ప్రయోగాల వేదికకు పునాదిరాయి

తూత్తుకూడి : ప్రధాని నరేంద్ర మోడీ బుధవారం తమిళనాడులో పర్యటించారు. మొత్తం రూ 17,000 కోట్ల విలువైన ప్రాజెక్టుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన కార్యక్రమాలలో పాల్గొన్నారు. యుపిఎ హయాంలో తమిళనాడు భారీ స్థాయి నిర్లక్ష్యానికి గురైందని బుధవారం సంబంధిత సభలలో విమర్శించారు. తమిళ ప్రజలను గాలికొదిలి పెట్టిన అక్రమం గతంలో కేంద్రంలో పరిపాలన సాగించిన కాంగ్రెస్ మిత్రపక్షాల ప్రభుత్వానిదే అని మండిపడ్డారు. ఇప్పుడు తమిళనాడులో నూతన అధ్యాయం ఆవిష్కృతమవుతోంది. కేంద్ర ప్రభుత్వ చొరవ, ప్రయత్నాలతో తమిళనాడులో ఆధునికతల అనుసంధాన ప్రక్రియ వేగవంతం అయిందని వివరించారు. తమిళనాడుకు కేంద్రం ఎంతో చేస్తోంది. వీటిని టీవీ ఛానల్స్, పత్రికల ద్వారా ప్రజల్లో తెలియచేసేందుకు జరిగే ప్రయత్నాలను కూడా ఇక్కడి పాలకులు అడ్డుకుంటున్నారని విమర్శించారు. అయితే ఇవేవీ తమిళనాడు ప్రగతి పనులకు ఆటంకం కాబోవని స్పష్టం చేశారు. తమిళనాడులోని ట్యూటికొరిన్‌లో తొట్టతొలి దేశీయ హరిత హైడ్రోజన్ వాటర్‌వే వెసల్‌ను ప్రధాని పచ్చజెండాతో ప్రారంభించారు. కేంద్రం చేపడుతున్న పలు పథకాలు, సరికొత్త సాంకేతిక వ్యవస్థలతో తమిళనాడులో జనజీవనంలో సరికొత్త హంగులు వచ్చి చేరాయని వివరించారు. ఇవి కేవలం ఇక్కడి ప్రాంతానికే కాకుండా మొత్తం భారతదేశ ప్రగతికి పనికి వస్తాయని తెలిపారు. తాను ఇక్కడ చెపుతున్నది ఓ రాజకీయ సిద్ధాంతాల ప్రాతిపదికన కాదని, తన సూత్రీకరణల ఆధారంగా కాదని, ఇదంతా కూడా ప్రగతి పథం సంబంధిత ప్రసంగం అని తేల్చిచెప్పారు. డిఎంకె – కాంగ్రెస్ పక్షాలపై ప్రధాని మోడీ ఘాటైన విమర్శలకు దిగారు. స్థానికుల నుంచి తరాలుగా డిమాండ్లుగా ఉన్న వాటిని తాను ఇప్పుడు కార్యరూపంలోకి తీసుకువచ్చానని, ఇది కొందరికి చేదైన నిజంగా ఉంటుందని, అయితే తప్పదని తేల్చిచెప్పారు. యుపిఎ హయాంలో ఇక్కడి డిఎంకె కేంద్రంలో అధికారం పంచుకున్నది, అయితే రాష్ట్రానికి అవసరం అయిన కార్యక్రమాలను అమలు చేయించిందా? అని ప్రశ్నించారు. వారికి తమ పవర్ తప్పితే జనం బాధల గురించి ఆలోచించే తీరిక లేకుండా పోయిందని, దీనితో రాష్ట్రం నానాటికి దిగజారిందని విమర్శించారు. ఇక ఇప్పుడు ఇక్కడ చేపట్టిన ఈ ప్రగతి కార్యక్రమాలన్నింటిని ఈ సేవకుడు తీసుకువచ్చినవే అని తమిళులకు మోడీ తెలిపారు.

కులశేఖరపట్టణంలో ఇస్రో ప్రయోగ కేంద్రం

ప్రధాని బుధవారం ఇక్కడ కులశేఖరపట్టణంలో ఇస్రో నూతన ప్రయోగ వేదికకు పునాదిరాయి వేశారు. దీని నిర్మాణ వ్యయం రూ 986 కోట్లు. కాగా ఇక్కడ నిర్మాణం పూర్తయితే ఈ వేదిక నుంచి ఏడాదికి 24 ప్రయోగాలు నిర్వహించే సత్తా ఇస్రో సంతరించుకుంటుంది. ఈ కొత్త కాంప్లెక్స్‌లో 35 ఏర్పాట్లు ఉంటాయి. ప్రత్యేకించి ఎంఎల్‌ఎస్ నిర్మాణం కీలకమైనది. ఇక్కడ ఈ అంతరిక్ష ప్రయోగాల కేంద్రం ఏర్పాటుతో భారత అంతరిక్ష కేంద్రం (ఇస్రో) విస్తరణ, అన్వేషణలు, ప్రయోగాల సామర్థ్యం మరింత పెరుగుతుంది. ఇటీవలి కాలంలో ఇస్రో ప్రయోగాలు విజయవంతం అవుతున్న దశలో సంస్థ ద్వారా శాటిలైట్లు నింగిలోకి పంపించేందుకు వివిధ దేశాల నుంచి డిమాండ్లు పెరుగుతున్న దశలో ఈ ప్రయోగ కేంద్రం ఏర్పాటు ఈ దిశలో కీలక పరిణామం అవుతుంది. ఈ విషయాలను కూడా ప్రధాని ప్రత్యేకించి ప్రస్తావించారు.

అత్యాచారం నిందితుడికి 51 ఏళ్ల జైలు

కేరళ పోక్సో కోర్టు సంచలన తీర్పు

ఇడుక్కి : కేరళలోని మున్నార్‌లో తన 17 ఏళ్ల పెంపుడు కుమార్తెపై అత్యాచారానికి పాల్పడిన ఒక 40 ఏళ్ల వ్యక్తికి కేరళ కోర్టు 51 సంవత్సరాల జైలు శిక్షను విధించింది. పోక్సో చట్టంతోపాటు, ఐపిసిలోని వివిధ సెక్షన్ల కింద నిందితుడికి మొత్తం 51 సంవత్సరాల కారాగార శిక్షను దేవికుళం ఫాస్ట్ ట్రాక్ ప్రత్యేక కోర్టు(పోక్సో) న్యాయమూర్తి సిరాజుద్దీన్ పిఎ విధించినట్లు ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్(ఎన్‌పిపి) స్మిజూ కె దాస్ బుధవారం తెలిపారు. అయితే ఒక వ్యక్తి గరిష్ఠంగా 20 ఏళ్ల జైలు శిక్షను అనుభవించాల్సి ఉంటుందని, అందుకే నిందితుడికి ఏకకాలంలో ఆ శిక్షను విధించడం జరిగిందని ఎన్‌పిపి తెలిపారు. ఇంత అత్యధిక కాలం జైలు శిక్షను ఒక న్యాయమూర్తి విధించడం ఇదే మొదటిసారని ఆయన చెప్పారు. అంతేగాక నిందితుడికి రూ. 1.55 లక్షల జరిమానాను న్యాయమూర్తి విధించారని, ఆ మొత్తాన్ని బాధితురాలికి అందచేయవలసి ఉంటుందని ఆయన చెప్పారు. బాధితురాలికి నష్టపరిహార పథకం కింద పరిహారాన్ని అందచేయాలని కూడా న్యాయమూర్తి సిఫార్సు చేశారు. దీనికి సంబంధించి ఇడుక్కి తోడుపుళా జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీకి ఆదేశాలు ఇచ్చారు. 2018లో బాధితురాలి ఇంట్లో లేని సమయంలో ఆమెపై ఆమె పెంపుడు తండ్రి మూడు వేర్వేరు రోజులలో అత్యాచారానికి పాల్పడినట్లు ఎన్‌పిపి తెలిపారు. ఈ విషయాన్ని ఎవరికైనా చెబితే బాధితురాలిని, ఆమె 34 ఏళ్ల తల్లిని చంపివేస్తానని కూడా నిందితుడు బెదిరించినట్లు ఆయన చెప్పారు.

జయప్రద అరెస్టుకు కోర్టు ఆదేశం

పరారీలో ఉన్న నిందితురాలిగా ప్రకటన

రాంపూర్ : ఎన్నికల కోడ్ ఉల్లంఘనలకు సంబంధించిన రెండు కేసులలో మాజీ ఎంపి, సినీ నటి జయప్రదను పరారీలో ఉన్న నిందితురాలిగా ఉత్తర్ ప్రదేశ్‌లోని రాంపూర్ కోర్టు ప్రకటించింది. మార్చి 6వ తేదీ లోగా ఆమెను అరెస్టు చేసి తమ ఎదుట హాజరుపరచాలని పోలీసులను కోర్టు మంగళవారం ఆదేశించింది. సీనియర్ ప్రాసికూక్యషన్ అధికారి అమర్‌నాథ్ తివారీ బుధవారం ఈ విషయాలను విలేకరులకు వెల్లడించారు. 2019 లోక్‌సభ ఎన్నికల సందర్భంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించారని ఆరోపిస్తూ కేమరి, స్వర్ పోలీసు స్టేషన్లలో రాంపూర్ మాజీ ఎంపి జయప్రదపై రెండు కేసులు నమోదయ్యాయని తివారీ తెలిపారు. 2019 ఎన్నికలలో రాంపూర్ నుంచి బిజెపి అభ్యర్థిగా పోటీ చేసిన జయప్రద సమాజ్‌వాది పార్టీ అభ్యర్థి ఆజం ఖాన్ చేతిలో ఓడిపోయారు. 2004, 2009లో రాంపూర్ నుంచి లోక్‌సభకు సమాజ్‌వాది పార్టీ తరఫున ఎన్నికైన జయప్రద తదనంతరం ఆ పార్టీ నుంచి సస్పెండ్ అయ్యారు. కాగా..ఈ రెండు కేసులలో ప్రత్యేక ఎంపిఎమ్మెల్యే కోర్టు అనేక సార్లు సమన్లు జారీచేసినప్పటికీ ఆమె కోర్టుకు హాజరుకాలేదు. ఆ తర్వాత ఆమెకు ఏడుసార్లు నాన్ బెయిలబుల్ వారెంట్లు జారీచేసినప్పటికీ ఆమెను కోర్టు ఎదుట పోలీసులు హాజరు పరచలేకపోయారు. జయప్రద అరెస్టు కాకుండా తప్పించుకుని తిరుగుతున్నారని, ఆమె ఫోన్ నంబర్లు కూడా స్విచాఫ్ అయ్యాయని కోర్టులో దాఖలు చేసిన లిఖితపూర్వక సమాధానంలో పోలీసులు తెలిపారు. దీంతో ఆగ్రహించిన న్యాయమూర్తి శోభిత్ బన్సాల్ ఆమెను పరారీలో ఉన్న నిందితురాలిగా ప్రకటించారు.

HDFC BANK
హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్
బ్రాంచ్: నాలుగవ అంతస్తు, క్రిషె సఫైర్, ఎంఎస్ఆర్ బ్లాక్, హైటెక్ సిటీ మెయిన్ రోడ్, మాదాపూర్, హైదరాబాద్-500081
CIN L65920MH1994PLC080618 వెబ్‌సైట్: www.hdfcbank.com

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్సియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్-2002 (చట్టము) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువబడే సెక్షన్-13(2) క్రింద

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్సియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచు హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ (తేది: 17 మార్చి, 2023 నాటి గౌ॥ ఎన్‌సిఎల్‌టి-ముంబయి వారి ఉత్తర్వు ద్వారా ఆమోదం పొందిన విలీన పథకం క్రింద హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో పూర్వపు హెచ్‌డిఎఫ్‌సి లిమిటెడ్ వారు విలీనమైనారు) (హెచ్‌డిఎఫ్‌సి) యొక్క అధీకృత అధికారి అయిన క్రింది సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద జారీ చేసిన డిమాండ్ నోటీసు ప్రకారము క్రింద తెలియజేసినట్లు సంబంధిత నోటీసు/లలో తేది నుండి 60 రోజులలోగా సంబంధిత డిమాండ్ నోటీసు/లలలో తెలిపిన బకాయి మొత్తమును తిరిగి చెల్లించమనిరుణగ్రహీత(లు)/చట్టబద్ధ వారసుడు(లు)/చట్టబద్ధ ప్రతినిధి(లు)లను కోరుతూ వివరములు ఈ క్రింది విధముగా తెలియజేయడమైనది. ఈ క్రింది సంతకందారు సదరు రుణగ్రహీత(లు)/చట్టబద్ధ వారసుడు(లు)/చట్టబద్ధ ప్రతినిధి(లు) తెలియబర్చిన ఆఖరి చిరునామాల యొక్క ప్రాంగణంలో ఈ నోటీసులను అతికించడమైనది. అంతేగాక సదరు నోటీసు కాపీలు ఈ క్రింది సంతకందారు వద్ద లభ్యమగును మరియు రుణగ్రహీత(లు)/చట్టబద్ధ వారసుడు(లు)/చట్టబద్ధ ప్రతినిధి(లు) సంబంధిత సదరు కాపీలు కావల్సిన వారు ఈ క్రింది సంతకందారు నుండి ఏదైనా పని దినములలో కార్యాలయ పని వేళలయందు పొందవచ్చును.

ఇందుకు సంబంధించి సదరు రుణగ్రహీత(లు) అమలు చేయబడిన రుణ ఒప్పందము మరియు ఇతర డాక్యుమెంట్లు/వ్రాసిన దాని ప్రకారము ఏవైనా ఉన్నచో వీటితో చదువబడే బకాయి మొత్తము చెల్లింపు తేదీ మరియు/లేదా రాబట్టుకొను వరకు కాలమ్ (సి) నందు దిగువ తెలియజేయబడిన సంబంధిత తేదీల నుండి సదరు డిమాండ్ నోటీసులలో వివరించబడిన ప్రకారము సాలుకు 18% చొప్పున తదుపరి వడ్డీతో సహా వారి సంబంధిత పేర్లతో క్రింద తెలియజేయబడిన మొత్తములను ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోపుగా **హెచ్‌డిఎఫ్‌సికి** చెల్లించవల్సిందిగా సదరు రుణగ్రహీతలు/చట్టబద్ధ వారసుడు(లు)/చట్టబద్ధ ప్రతినిధి(లు)కు మరొక పర్యాయము ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది. సదరు రుణగ్రహీత(లు)చే వరుసగా **హెచ్‌డిఎఫ్‌సికి** దిగువ సెక్యూర్డ్ చేయబడిన ఆస్తి(లు) రుణం తిరిగి చెల్లించుటకు తగిన విధంగా సెక్యూరిటీగా తనఖా పెట్టబడినవి.

మీ సెక్యూర్డ్ ఆస్తి/లను విడిపించుటలో లభ్యతనందు గల సమయమునకు సంబంధించి చట్టము యొక్క సెక్షన్ 13 నందలి ఉపసెక్షన్ (8) నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీత(లు)/చట్టబద్ధ వారసుడు(లు)/చట్టబద్ధ ప్రతినిధి(లు)ల దృష్టికి తేవడమైనది.

క్ర. సం.	రుణగ్రహీత(లు)/ చట్టబద్ధ వారసుడు (లు)/ చట్టబద్ధ ప్రతినిధి(లు)	మొత్తము రావలసిన బకాయిలు	డిమాండ్ నోటీసు తేదీ	సెక్యూర్డ్ ఆస్తి(లు)/ స్థిరాస్తి(లు) యొక్క వివరణ
(a)	(b)	(C)	(d)	(e)
1	శ్రీమతి బొక్క ప్రియాంక (రుణగ్రహీత) మరియు శ్రీ బొక్క బాలకృష్ణారెడ్డి (సహ-రుణగ్రహీత)	31-డిసెంబర్-2023* నాటికి రూ. 11,22,284/- (రూపాయలు పదకొండు లక్షల ఇరవై రెండు వేల రెండు వందల ఎనభై నాలుగు మాత్రమే)	22-జనవరి-2024	తెలంగాణ, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, ఉప్పల్ మండలం, బండ్లగూడ గ్రామం వద్ద గల సహభావన టౌన్ షిప్ అనే పేరు మరియు స్టైల్‌లో సర్వే నెం. 42లో 01 బిహెచ్‌కె టవర్ నెం. D04, 545 చ.అ.ల ఫ్లింత్ ఏరియాతో కల ఫ్లాట్ నెం. 511 యావత్తు. **సరిహద్దులు: ఉత్తరం:** దక్ష్, **దక్షిణం:** ఫ్లాట్ నెం. 512, **తూర్పు:** ఖాళీ ప్రదేశము, **పడమర:** కారిడార్.
2	శ్రీ శ్యాం ప్రసాద్ పగడ (రుణగ్రహీత) మరియు శ్రీమతి మాదవి మడక (సహ-రుణగ్రహీత)	31-డిసెంబర్-2023* నాటికి రూ. 63,82,000/- (రూపాయలు అరవై మూడు లక్షల ఎనభై రెండు వేలు మాత్రమే)	22-జనవరి-2024	రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి మండలం, చందానగర్ గ్రామంలోని సర్వే నెం. 274(భాగం)లో ఉన్న 56 చ.గ.లు లేదా 46.82 చ.మీ.ల విస్తీర్ణం గల భూమి అవిభాజ్య వాటాతోపాటు "అపర్ణ హిల్ పార్క్ లేక్ బ్రీజ్"గా పిలువబడే ప్రాజెక్ట్‌లో నిర్మించబడి ఒక కార్‌పార్కింగ్ స్లాట్‌తో పాటు 1610 చ.అ.ల మొత్తం బిల్టప్ ఏరియా, 305 చ.అ.ల కామన్ ఏరియా మరియు 1305 చ.అ.ల ఫ్లింత్ ఏరియాతో బ్లాక్ నెం.సిలో 2వ అంతస్తులో అపార్ట్‌మెంట్ నెం.202 యావత్తు. సరిహద్దులు: ఉత్తరం: ఖాళీ ప్రదేశం, దక్షిణం: ఖాళీ ప్రదేశం, తూర్పు: స్టెయిర్ కేస్ & కారిడార్, పడమర: ఖాళీ ప్రదేశం.
3	శ్రీ పంతం సత్య నారాయణ (రుణగ్రహీత)	31-డిసెంబర్-2023* నాటికి రూ.11,09,387/- (రూపాయలు పదకొండు లక్షల తొమ్మిది వేల మూడు వందల ఎనభై ఏడు మాత్రమే)	22-జనవరి-2024	ఇబ్రహీంపట్నం రిజిస్ట్రేషన్ సబ్-జిల్లా పరిధిలో రంగారెడ్డి జిల్లా, చర్ల పటేల్‌గూడ గ్రామ పంచాయితీ క్రింద ఇబ్రహీంపట్నం మండలం, కల్సా ఇబ్రహీంపట్నం గ్రామం వద్దగల LP No. 000071/LO/Plg/HMDA/2017 ప్రకారం జిబి'ఎస్ సెరినిసిటీ (ఫేజ్-2) (HMDA)లోని సర్వే నెం.లు 621, 622 &623లో 353 చ.గ.లు లేదా 295.14 చ.మీ.ల విస్తీర్ణం, ఓపెన్ ప్లాట్ నెం. 247 దక్షిణ భాగం యావత్తు. సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం. 247 ఉత్తర భాగం, దక్షిణం: ప్లాట్ నెం. 246, తూర్పు: 33' వెడల్పు రోడ్డు, పడమర: ప్లాట్ నెంలు. 237 భాగం మరియు 238
4	శ్రీ కూసంపూడి బాలాజి మణికంఠ సత్యనారాయణ (రుణగ్రహీత)	31-డిసెంబర్-2023* నాటికి రూ.23,31,294/-(రూపాయలు ఇరవై మూడు లక్షల ముప్పై ఒక్క వేల రెండు వందల తొంభై నాలుగు మాత్రమే)	22-జనవరి-2024	తెలంగాణ రాష్ట్రం, రంగారెడ్డి జిల్లా, గండిపేట మండలం, నెక్నంపూర్ గ్రామం & జిపి వద్ద గల సర్వే నెం. 115లో ప్లాట్ నెం.లు 195, 196, 211, 212/భాగంలో 52.48 చ.గ.ల విస్తీర్ణం భూమి అవిభాజ్య వాటాతోపాటు (1195.00 చ.గ.లలో) 1300 చ.అ.ల బిల్టప్ ఏరియాతో (స్టిల్ట్ ఫ్లోర్‌లో ఒక కార్ పార్కింగ్ స్థలం మరియు కామన్ ఏరియాతో కలిపి) జెఎస్ఆర్ ఐలాండ్‌గా పిలువబడే భవనం, రూఫ్స్ మరియు భీమ్స్, కాలమ్స్‌తో 3వ అంతస్తులో ఫ్లాట్ నెం. 302 (పశ్చిమ ఫేసింగ్) యావత్తు. సరిహద్దులు: ఉత్తరం: ఖాళీ ప్రదేశం & లిఫ్ట్, దక్షిణం: ఖాళీ ప్రదేశం, తూర్పు: ఖాళీ ప్రదేశం, పడమర: కారిడార్ & స్టెయిర్ కేస్.
5	శ్రీ బెదరకోట కార్తీక్ కుమార్ (రుణగ్రహీత) మరియు శ్రీమతి బెదరకోట అనిత రాణి (సహ-రుణగ్రహీత)	31-డిసెంబర్-2023* నాటికి రూ.24,21,242/- (రూపాయలు ఇరవై నాలుగు లక్షల ఇరవై ఒక్క వేల రెండు వందల నలభై రెండు మాత్రమే)	22-జనవరి-2024	ఎల్‌బి నగర్, రంగారెడ్డి (ఈస్ట్) జిల్లా, రిజిస్ట్రార్, రిజిస్ట్రేషన్ జిల్లా రంగారెడ్డి జిల్లా, బడంగ్‌పేట్ నగర పంచాయతీ పరిధిలో సరూర్‌నగర్ రెవెన్యూ మండలం, బడంగ్‌పేట్ గ్రామం వద్ద గల ఆర్‌సిసి రూఫ్ 690 ఫ్లింత్ ఏరియాతో సర్వే నెం. 76/1ఉలో 144 చ.గ.ల లేదా 120.39 చ.మీ.ల విస్తీర్ణము గల ప్లాట్ నెం. 9పై ఉన్న గృహము యావత్తు. **సరిహద్దులు: ఉత్తరం:** 30' వెడల్పు రోడ్డు, **దక్షిణం:** బి. భూమ్ రెడ్డికి చెందిన భూమి, **తూర్పు:** ప్లాట్ నెం. 10, **పడమర:** ప్లాట్ నెం. 8/1.
6	శ్రీ అబ్దుల్ రషీద్ (రుణగ్రహీత) మరియు శ్రీమతి బేగం కౌసర్ (సహ-రుణగ్రహీత)	31-డిసెంబర్-2023* నాటికి రూ. 23,37,171/- (రూపాయలు ఇరవై మూడు లక్షల ముప్పై ఏడు వేల నూట డెబ్బై ఒక్కటి మాత్రమే)	22-జనవరి-2024	తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్, రెడ్ హిల్స్ వద్దగల, మున్సిపల్ నెం. 11-5-44 గల ఆవరణలో "అమిన్ టవర్స్" గా పిలువబడే కాంప్లెక్స్‌లో 20.00 చ.గ.లు లేదా 16.72 చ.మీ.ల భూమి అవిభాజ్య వాటాతోపాటు 927 చ.అ.లు లేదా 86.12 చ.మీ.ల విస్తీర్ణం మున్సిపల్ నెం. 11-5-44/ఎ/307 (పిటిఐ నెం. 1071107048) మూడవ అంతస్తులో గల ఫ్లాట్ నెం. 307 యావత్తు. సరిహద్దులు: ఉత్తరం: స్టెయిర్‌కేస్ & లిఫ్ట్, దక్షిణం: ఖాళీ ప్రదేశం, తూర్పు: కారిడార్, పడమర: ఖాళీ ప్రదేశం.

*సాలుకు 18% చొప్పున వర్తించు భవిష్య వడ్డీతో, అనుషంగిక ఖర్చులు, ధరలు మరియు ఛార్జీలు మొదలగునవి నేటి వరకు చెల్లింపు మరియు/లేదా తీరేవరకు చెల్లించవలెను.

సదరు రుణగ్రహీతలు ఒకవేళ **హెచ్‌డిఎఫ్‌సికి** పైన తెలిపిన మొత్తమును చెల్లించుటలో విఫలమైనట్లయితే అప్పుడు **హెచ్‌డిఎఫ్‌సి** వారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద వర్తించు రూల్స్ ప్రకారము సదరు రుణగ్రహీత(లు)/చట్టబద్ధ వారసుడు(లు)/చట్టబద్ధ ప్రతినిధి(లు) వారి స్వంత బాధ్యతపై ధరలతో కూడిన పర్యవసానముతో పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తి(లు)/స్థిరాస్తి(లు)పై **హెచ్‌డిఎఫ్‌సి** వారు ముందుకు సాగెదరు. కావున సదరు రుణగ్రహీత(లు)/చట్టబద్ధ వారసుడు(లు)/చట్టబద్ధ ప్రతినిధి(లు) వారు సదరు చట్టం క్రింద పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తి(లు)/స్థిరాస్తి(లు) **హెచ్‌డిఎఫ్‌సి** వారి ముందస్తు వ్రాత పూర్వక అనుమతి లేకుండా ఏవిధమైన అమ్మకము లేదా లీజు లేదా మరే ఇతర విధములైన బదిలీలు చేయుటకు నిషేధించడమైనది. ఎవరైనా వ్యక్తి సదరు చట్టము లేదా రూల్స్‌ను ఉల్లంఘించినట్లయితే అట్టివారు చట్టంలోని తెలిపిన రూల్స్ ప్రకారము కారాగారము మరియు/లేదా జరిమానాకు శిక్షార్హులు.

తేది: 28.02.2024
ప్రదేశం: హైదరాబాద్
హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ తరపున
సం/- అధీకృత అధికారి
రిజిస్టర్డ్ కార్యాలయం: హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ హౌస్, సేనాపతి బాపట్ మార్గ్, లోయర్ పరేల్ (వెస్ట్), ముంబయి-400020

భారతీయ రాకెట్‌పై చైనా జాతీయ పతాకం!

- డిఎంకె మంత్రి యాడ్‌పై ప్రధాని మోడీ ఫైర్
- అందులో తప్పేమిటన్న డిఎంకె ఎంపి కనిమోళి

చెన్నై : తమిళనాడులోని కులశేఖరపట్నంలో భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ(ఇస్రో) తన రెండు ప్రయోగ కేంద్రాన్ని ఏర్పాటు చేయడాన్ని ప్రశంసిస్తూ తమిళనాడుకు చెందిన డిఎంకె మంత్రి ఒకరు వార్తాపత్రికల్లో ఇచ్చిన ఒక ప్రకటన (యాడ్) ప్రకంపనలు సృష్టించింది. ఆ ప్రకటనలో చైనా పతాకాన్ని రాకెట్‌పై ప్రముఖంగా ముద్ర